కర్నూలు | నంద్యాల
వార్త
12 డిసెంబర్ , 2024 గురువారం పేజీలు 4


# 100పడకల ఆసుపత్రిగా... ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే



**ఆదోని,డిసెంబరు 11,ప్రభాతవార్త**
పట్టణంలోని ఎంసిహెచ్ హాస్పిటల్‌ను 50పడకల నుండి 100పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. బుధవారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారిని శిరీషని కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ ఆదోని ఎంసిహెచ్ కేవలం ఆదోని పట్టణానికి మాత్రమే కాదు,మండలంతో పాటు 14మండలాల ప్రజలు నిత్యం ఎంసిహెచ్ హాస్పిటల్‌కి వచ్చి వైద్యం చేయించుకుంటారన్నారు. లక్షలమందికి ఉపయోగకరమైదని ఆదోని,కర్ణాటక సరిహద్దు ప్రాంతం కాబట్టి కర్ణాటక నుండి కూడా ప్రజలు ఎంసిఏ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తుంటారని అయితే కేవలం 50పడకలే ఉండడంతో ఆసుపత్రిలో సరైన వైద్యం అందించలేకపోతున్నారన్నారు. వెంటనే 100పడకల ఆసుపత్రిగా మార్చడానికి ప్రణాళికలు సిద్దం చేసి సరిపడ స్టాఫ్‌ను కేటాయించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.

# ముగ్గురు దొంగలు అరెస్ట్..!

**: బంగారు, వెండి, నగదు స్వాధీనం**
**సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి**

**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను బుధవారం అరెస్ట్ చేసినట్లు నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. షికారి కమ్నూర్, షికారి నానాసింగ్, షికారి అవర్‌సింగ్‌లు తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడేవారని, వారిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.55వేల నగదు, రెండు తులాల బంగారు చైన్, 15తులాల వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిలో షికారి కన్నూర్‌పై నందికొట్కూరు, కర్నూలు పోలీసుస్టేషన్లలో పాత దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. షికారి అవర్‌సింగ్‌పై ఇప్పటి వరకు 14 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరుచగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు అదేశించారన్నారు. దొంగల సమాచారాన్ని రాబట్టి వారిని పట్టుకునేందుకు కృషి చేసిన ఎస్‌ఐలు చంద్రశేఖర్, సురేష్, ఏఎస్ఐ రామచంద్ర, హెచ్‌సి బివి.రమణ, పోలీసులు చెన్నయ్య, లక్ష్మికుమార్, అబ్దుల్‌బార్, క్యూఆర్‌టి సిబ్బంది, హోంగార్డ్ పరుశురామ్‌లను డిఎస్‌పి రామాంజినాయక్ అభినందిచారని సీఐ తెలిపారు.



# కొండల చిరునామా.. ఎక్కడ సారూ..!

ప్రకృతిలో భాగమైన కొండలు, కోనలు, చెరువులు, ఖనిజాలు కనుమరుగై పోతున్నాయి. అక్రమ సంపాదనే లక్ష్యంగా జీవిస్తున్న అత్యాశపరుల స్వార్థం వల్ల ప్రకృతి వనరులు గాలిలో కలిసి పోతున్నాయి. కొండలు, చెరువుల, ఖనిజాలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన వివిధ శాఖల అధికారులు సిబ్బంది కూడ అక్రమాలకు అండగా నిలిచి జేబులను నింపు కుంటున్నారు. భవిష్యత్తు తరాల మాట దేవుడెరుగు ప్రస్తుతం ఉన్న జీవరాశులకు కూడ ప్రకృతి సంపద అందడం గగనంగా మారుతోంది. ప్రతి ప్రాంతంలో ఎత్తుగా కనిపిస్తూ కనువిందు చేసే కొండలు నేడు చదురుగా కనిపిస్తున్నాయి. మరి కొన్ని ప్రాంతాలలో కొండలను తవ్వి నిర్మాణాలు చేసేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరుతో అనుమతులు లేకుండ మట్టి తవ్వకాల కోసం కొండలను, గుట్టలను తవ్వి పారేస్తున్నారు. కాలక్రమేణ కనుమరుగవుతున్న కొండలలో సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై.. ప్రభాతవార్త కథనం.

- తరిగి పోతున్న కొండలు..
- కొండలను పిండి చేస్తున్న అక్రమార్కులు
- యధేచ్ఛగా అక్రమ తవ్వకాలు.. ఎర్రమట్టి తరలింపు
- పట్టించుకోని అధికారులు..
- నిద్రమత్తులో రెవెన్యూ సిబ్బంది



**ప్యాపిలి డిసెంబరు11 ప్రభాతవార్త:** మండలంలోని పలు ప్రాంతాలలో అక్రమ మట్టి తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామ శివారులలోని షా కొండను జెసిబిలతో ఎటువంటి అనుమతి లేకుండనే దర్జాగా తవ్వి మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్నప్పటికి అడిగే నాధుడే కనిపించడం లేదు. బహిరంగంగానే భారీ వాహనాలలో ఎర్రమట్టి అధికారులు ఎదుటనే వెళ్ళి పోతుంటే నివారించాలనే ధ్యాస కూడ వారికి లేకపోవడం శోచనీయం. అక్రమ తవ్వకాల వల్ల కరిగిపోతున్న కొండలు భవిష్యత్తు తరాలకు కనిపించ కుండ పోతాయనడంలో అతిశయోక్తి కాదు. కొండలను చిత్రపటాలలో చూడాలి ్సన పరిస్థితులు భవిష్యత్తు తరాలకు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. మానవుని లో పెరిగిన అధిక సంపాదన అత్యాశ వల్ల జరుగుతున్న సహజ వనరుల వినాశనం వల్లనే ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ప్రాణనష్టం కలుగుతున్నదని మేధావులు చెపుతున్నారు. ప్యాపిలి మండలంలో యదేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను నివారించాల్సిన అధికారగణాలు అక్రమార్కులు అందించే ముడుపుల ఆశలలో మగ్గుతు న్నారు. ప్రాణకోటిని కాపాడాల్సిన ప్రకృతి సంపద అయిన కొండలు కొంతమందికి మాత్రం కానుంలు కురిపించే కల్ప వృక్షాలుగా మారిపోయాయని చెప్పవచ్చు. ఇప్పటికైన సంబంధిత శాఖల అధికారులు ని ద్రమత్తును వదిలిపెట్టి ప్రకృతి వనరులను కాపాడి భవిష్యత్తు తరాలకు ప్రకృతి అందించే సహజ సంపదను అందించాలని ప్రకృతి ప్రేమికులు కోరారు.

# అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు



**గోనెగండ్ల డిసెంబరు 11 ప్రభాతవార్త**
అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు సూచించారు.బుధవారం గోనెగండ్ల పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.మండలంలో క్రైమ్ రేటును అడిగి తెలుసుకున్నారు.మండలంలో ఏ గ్రామాలలో నేరాలు అధికంగా జరుగుతున్నాయి.అందుకు గల కారణాలను సీఐని అడిగి తెలుసుకున్నారు.ఫ్యాక్షన్ జోన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పికెట్‌లను నిర్వహించాలని ఆయన సూచించారు.గ్రామాలలో మాట్కా,జూదం,కల్తి మద్యం పై ఉక్కుపాదం మోపాలన్నారు.అలాగే స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని చట్ట ప్రకారం న్యాయం చేయాలని ఇబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ గంగాధర్,ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, సబ్బంది పాల్గొన్నారు.



# రైతులే అజమాయిషీగా.. సాగునీటి ఎన్నికలు..!

- సాగునీటి సంఘాలకు ఎన్నికలొచ్చాయి!
- దశాబ్ద కాలం తరువాత నూతన నిర్ణయం..
- జిల్లాలో 123 సాగునీటి సంఘాలు.. 10 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు.. 2 ప్రాజెక్టు కమిటీలు
- 14వ తేది నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం..
- డిసెంబరు 20 నాటికల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తికై కసరత్తు..

**కోసిగి, డిసెంబరు 11, ప్రభాతవార్త**
"సాగునీటిపై రైతులే అజామాషియిషీ చేయాలని వారే సాగునీటిని వినియోగించుకుని అభివృద్ధి చెందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాలకుఎని ్నకలను చేపట్టింది.. ముఖ్యంగా సాగునీరు పారే కాలువలు రైతుల సమక్షంలోనే అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం దశాబ్ద కాలం తరువాత ఈ సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది..ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తరు ్వలు కూడా వెలువడ్డాయి..దీంతో బుధవారం ఎని ్నకల నోటిఫికేషన్ విడుదల చేసింది..ఈ 14వ తేది నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఈ ఎన్నికలు డిసెంబరు 20 కల్లా పూర్తి చేయాలని భావిస్తోంది.. కాగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు సాగునీటి సంఘాలకు ఎని ్నకలతేదీలను ప్రకటించి తుఫానులు, భారీ వర్షాల కారణంగా వాయిదా వేస్తూ వచ్చింది. మూడోసారి బుధవారం నూతన నోటిఫికేషన్ ప్రకటించింది.ఈ సారైనా వాయిదా పడుకుండా ఎని ్నకలు జరపాలని రైతులు కోరుతున్నారు".. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు ఎని ్నకలు నిర్వహించాలని నిర్ణయించింది..ఈ మేరకు సాగునీటి సంఘాల ఎని ్నకల కోసం ఉత్తర్వులు జారీ చేసింది.. భారీ, మధ్య, చిన్ననీటి పారుదల శాఖలకు సంబందించిన ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలునిర్వహిస్తారు.. ఎని ్నకల నిర్వహణ నేపథ్యంలో సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాలను రెవెన్యూశాఖ సిద్ధం చేసింది..ఇందుకు సంబందించి మార్గదర్శకాలను సూచించి డిసెంబరు 20 కల్లా ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ కోసం ఇటీవల జరిగిన ఏపి క్యాబినెట్ భేటిలో ఆమోదం కూడా తెలిపారు..ఇక కర్నూలు జిల్లాలో 123 నీటి సంఘాలు, 10 డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డీసీ)లు, 2 ప్రాజెక్టు కమిటీ(పీసీ)లు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.. అనేక ప్రాంతాల్లో గ్రామాల నుండి వ్యవసాయ భూములకురాకపోకలు సాగించే ప్రాంతాల్లో వంతెనలు, కల్వర్టుల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది..ప్రత్యేకంగా వ్యవసాయ భూముల్లో వెళ్లడానికి రోడ్ల నిర్మాణం సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది.. అనేక ప్రాంతాల్లో సాగునీటి కాలువలకు చేసిన రివిటింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయి.. ఇవన్నీ కూడా సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగితే పారదర్శకంగా ఉంటుందని ప్రభుత్వం భావించింది.. మరోవైపు రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎని ్నకల్లో టీడీపీ అధికారంలోకి వచ్చింది.. ఈ తరువాత 2015లో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు.అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోలేదు.. అలాగే 2020లో సాగునీటి సంఘాలవ్యవస్థను రద్దు చేసింది..ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం హయాంలో భూముల రీసర్వే జరపడంతో అనేక ప్రాంతాల్లోని సర్వే నంబర్లు సబ్ డివిజన్‌గా మారాయి.. ఈ మద్యకాలంలో భూముల అమ్మకాలు కొనుగోలు జరిగాయి.. దీనికి సంబందించిన పాత జాబితాలను నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది.. రెవెన్యూశాఖ అధికారులు పాత జాబితాలను పరిశీలించినూతన సర్వే నంబర్లతో నూతన నీటివినియోగదారుల జాబితాలు రూపొందించి నీటి పారుదల శాఖ అధికారులకు అందజేయవలసి ఉంటుంది..గత నెల నవంబరు 6వ తేది నుండి 10తేది వరకు గ్రామాల వారీగా..

• వివరాలు 2లో

# 26 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు

**: ఈనెల 6 నుండి మొత్తం 2390 అర్జీలు**



**కర్నూలు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
జిల్లాలో బుధవారం 26 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. బుధవారం ఆదోని రెవెన్యూ డివిజన్ లోని ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామం 186, గోనెగండ్ల మండలం గోనెగండ్ల గ్రామం 34, నందవరం మండలం ముగతి గ్రామం 32, కోసిగి మండలం చిర్థాన్కలు గ్రామం 21, మంత్రాలయం మండలం సూగురు గ్రామం 10, పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామం 14, ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామం 26 ఇస్వీ గ్రామం 15, హోళగుంద మండలం నేరనికి గ్రామం 12, కౌతాళం మండలం గుడికంబాలి గ్రామం 11, మరాలి గ్రామం 7. కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని ఓర్వకల్లు మండలం పుడిచర్ల గ్రామం 18, కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామం 21, వెల్దుర్తి మండలం వెల్దుర్తి గ్రామం 53 , కోడుమూరు మండలం లద్దగిరి గ్రామం 78, కర్నూలు రూరల్ మండలం ఈ.తాండ్రపాడు గ్రామం 12, గూడూరు మండలం నాగలాపురం గ్రామం 13, సి.బెలగల్ మండలం కొత్తకోట గ్రామం 6.. పత్తికొండ రెవెన్యూ డివిజన్ లోని తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామం 12, క్రిష్ణగిరి మండలం ఎరుకలచెరువు గ్రామం 12, ఆలూరు మండలం హతిబెలగల్ గ్రామం 39, చిప్పగిరి మండలం గ్రామం బెల్డోన గ్రామం 34, ఆస్పరి మండలం కైరుపుల గ్రామం 14, హలహర్వి మండలం విరుపపురం గ్రామం 9, బొలగోట గ్రామం 6 , కుర్లెహాలి గ్రామం 23 , దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం 6.. మొత్తం 26 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 724 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఇందులో ప్రభుత్వ భూములపై ఆక్రమణ/రక్షణ 1, ఇంటి పట్టాల కొరకు 77, ప్రభుత్వ భూమి కొరకు 13, కుల ధృవీకరణ 1, నిషిద్ధ భూముల జాబితా నుండి తమ భూములు తొలగించాలనే ఫిర్యాదులు 20, రీ సర్వే గ్రీవెన్సు 23, జిఎస్ డబ్ల్యూఎస్/మీసేవ గ్రీవెన్స్ 4, ఇనామ్స్ గ్రీవెన్స్ 4, భూ సేకరణ ఫిర్యాదులు 1, ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి 516, మార్గ వివాదాల ఫిర్యాదులు 6, ఇతరాలు 58 మొత్తం కలిపి 724 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది(మొదటి రోజున) 730 అర్జీలు , 9 వ తేది ( రెండవ రోజు) 227 అర్జీలు, 10 వ తేది 709 అర్జీలు, 11 వ తేది 724 అర్జీలు మొత్తం ఇప్పటి వరకు 2390 అర్జీలు అధికారులు స్వీకరించడం జరిగింది.

# జిఓ నెంబరు 98 కాగితాలకే.. పరిమితమా...!

**: రెండో విడతా జాబితాపై కనికరం చూపని ఇరిగేషన్ అధికారులు**
**: ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఏలకు విన్నవించిన ఫలితం శూన్యం**
**: కొత్తపల్లి మండలం గుమ్మడాపురం గ్రామానికి చెందిన నిరుద్యోగి బొల్లుప్రసాద్ అలుపెరని పోరాటం**





**ఆత్మకూరు,డిసెంబర్11,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిరుద్యోగులు రాష్ట్రానికి వెలుగునిచ్చి తాము మాత్రం చీకట్లో మగ్గుతున్న పట్టించుకోని పాలక ప్రతిపక్షాలు, చోద్యం చూస్తున్న ఉన్నత స్థాయి అధికారులు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో 130 గ్రామాలకు పైగా ముంపుకు గురైనవి. ఈ బృహత్తర బహులార్ధక సాధక ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం త్యాగం చేసి శ్రీశైలం ముంపు బాధితులు సమితలయ్యారు. దేశానికే వెలుగులు ప్రసాదించే ఈ జలాశయం కోసం యావదస్తులను త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాల జీవితాలు నాలుగు దశాబ్దాలు కావస్తున్న నేటికి బాగుపడలేని పరిస్థితి నెలకొంది. వీటికి కారకులైన ప్రభుత్వ పాలక పక్ష అధికారుల నిర్లక్ష్యమే వీటికి ఉదాహరణగా చెప్పవచ్చు. మా బాధలు కష్టాలు కన్నీళ్లు కడగండ్లను తెలుసుకొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 15వ తేది ఏప్రిల్ 1986న జిఒ నెంబరు 98 ప్రకారం ఇంటికొక ఉదో ్యగం ఇస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో దాదాపుగా 44 గ్రామాలు ముంపుకు గురైనవి. తాత ముత్తాతల నుంచి ఆహర్నిశలు కష్టపడి సంపాదించిన ఆస్తులను సైతం పచ్చని పంట పొలాలను ఇళ్లను కల్లాలను ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి దిక్కుతోచని స్థితిలో వలసలు వెళ్లి తల్లి లాంటిగ్రామాలను విడిచి పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ముందు చూపులేక ప్రజలకు గమ్య ఏమిటి తెలియక దిక్కుతోచని స్థితిలో తెలియని ప్రాంతాలకు వలసలు వెళ్లి నిద్రహారాలు లేక అల్లాడిపోయి 1లక్ష50వేల మంది అష్టకష్టాలు పాలయ్యారు.

• వివరాలు 2లో

# అన్నదాన కార్యక్రమానికి ఒకటిన్నర లక్ష విరాళం

– ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**చిప్పగిరి,డిసెంబరు 11,ప్రభాతవార్త**
స్వామియే శరణం అయ్యప్ప..అన్నదాన ప్రభువే శరణం.. అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి ఒకటిన్నర లక్ష రూపాయల విరాళం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి బుధవారం చిప్పగిరి మండల కేంద్రంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గురుస్వామి చిప్పగిరి అయ్యప్ప స్వామి భక్త మండలికి 41రోజు అన్నదాన కార్యక్రమానికి విరాళం అందచేశారు. దీంతో అయ్యప్ప స్వామి భక్తమండలి స్వాములు మాట్లాడుతూ ఎమ్మెల్యే విరుపాక్షిని ఆయన కుటుంబాన్ని అయ్యప్పస్వామి చల్లగా చూసి ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములతో పాటు చిప్పగిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రిలీఫ్ ఫండ్ చెక్కులను.. పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మిడుతూరుడిసెంబరు11 ప్రభాతవార్త:**
మండలంలోని చింతలపల్లికి మజారా పంచాయితీకి గ్రామమైన కాజీపేట, రోళ్ళపాడు, తలముడిపి గ్రామాలకు చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పంపిణీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే ఆయా గ్రామాలలో పర్యటిస్తూ కాజీపేట గ్రామానికి చెందిన సీతారామ రెడ్డికి ఆరు లక్షలు, తలముడిపి గ్రామానికి చెందిన ఉషారాణికి 80000, రోల్లపాడు గ్రామానికి చెందిన శంకరమ్మ కు 80 వేల విలువగల చెక్కులను స్వయంగా ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద సంబంధిత వ్యక్తులకు జాప్యం లేకుండా పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నాడని ఎమ్మెల్యే చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బాధితులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జాప్యం లేకుండా రిలీఫ్ ఫండ్ కు సహకరించిన స్థానిక నాయకులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, రెడ్డివారి వెంకటేశ్వర రెడ్డి, రోల్లపాడు స్వామి రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,సర్వోత్తమ రెడ్డి, రవీంద్రబాబు, ప లచాని మహేశ్వర్ రెడ్డి, ఇద్దరిస్, వంగాల రవికాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 11, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒర్సి రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్రా వ్యాపార సంస్థ సి ఎం ఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను పార్కురోడ్డు నందు బుధవారం పాణ్యం గౌరు చరితారెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం స్టోర్‌లోని అన్నిరకాల వస్త్రాలను పరిశీలించి అందరు మెచ్చె అన్నిరకాల డిజైన్లు చాల తక్కువ ధరలకే లభిస్తాయని కొనియాడారు. మన కర్నూలుకు సిఎంఆర్ లాంటి పెద్ద మాల్ రావడం మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సిఎంఆర్ చైర్మన్ వెంకటరమణకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి విష్ణువర్ధన్‌రెడ్డి, కుడా చైర ్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మొదట కొనుగోల చేశారు. ఈసందర ్భంగా సి ఎం ఆర్ ఫౌండర్ అండ్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మా యొక్క 40వ షోరూం కర్నూలులో ప్రారంభించడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్నిమోడల్స్‌లో కుటుంబమంతంటికి వచ్చే విధంగా వస్త్రాలు అన్నివర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే లభించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీతారలు సంయుక్త మీనన్ మరియు మీనాక్షి చౌదరి ప్రతే ్యక ఆకర్షణగా నిలిచారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్నిరకాల వస్త్రాలను పరిశీలించి ఇక్కడ అన్నిరకాల వస్త్రాల క్వాలిటి బాగుందని రిజినబుల్ రెట్లతో లభిస్తాయన్నారు. అభిమానులతో సెల్ఫిలు దిగి తమ డ్యాన్సులతో ఫ్యాన్సును ఉర్రూతలూగించారు.



## జిఓ నెంబరు 98 కాగితాలకే.. పరిమితమా...!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రభుత్వం ఇచ్చిన నామమాత్రపు పరిహారం బాధితుల కడగండ్లను తీర్చలేకపోగా ముంపు రైతులకు అప్పటి ప్రభుత్వం ఆవేదనను మిగిల్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికమైన హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం 1963లో ప్రారంభమైన 1984నాటికి పూర్తయింది. ఈ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 885 అడుగులు కాగా 215.8టిఎంసీలు నీటి విస్తీర్ణం 209 మైళ్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడిగా కుడి ఎడమల జల విద్యుత్ కేంద్రాల ఉత్పత్తి సామర్థ్యం 1670 మెగావాట్ల ఈ కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి రోజువారి సగటు ఆదాయం దాదాపుగా 600కోట్లు ఉంటుంది. ఎంఎల్ఏ, మంత్రులు మా సమస్యను మరుగున పడేశారని మా ఆవేదన ఆక్రందనను నేటికి పట్టించుకోకపోవడం శోచనీయమని ముంపు నిరా వ్రాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ జిఓ 98 ప్రకారం భారీ నీటి పారుదల శాకలో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టు ఆఫిసుల యందు 50శాతం ఉద్యోగాలు అంటే జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు, అంతకన్న తక్కువ క్యాడర్ గల పోస్టుల భర్తీ చేయవలెనని పై జిఓ సారాంశం రాష్ట్ర ముఖ్యమంత్రులకు జిల్లా ఇంచార్జీ మంత్రులకు, ఎంఎల్ఏ, ఎంపిలకు ఉన్నతాధికారులకు పాలక పక్షాలకు ప్రతిపక్షాలకు వినతులు, వినతి పత్రాలు సమర్పించి మాకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్న కనుకరించని సమయంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, 2004లో అమర నిరహారదీక్షలు సైతం చేసిన్నప్పటికి ప్రభుత్వం ఇదిగో ఇస్తాం అదితో ఇస్తామని కంటితదుపు చర్యగా హామీలు ఇచ్చి నేటికి నేరవేర్చలేదు. 2011లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి జూపాడుబంగ్లా రచ్చబండ కార్యక్రమానికి వచ్చిన సందర్బంగా ముఖ్యమంత్రిని నీటిముంపు నిరుద్యోగులు అడ్డుకోవడంతో సమస్య విన్న ముఖ్యమంత్రి మొదటి విడత 962 మందిలో సినియార్టీ ప్రకారం 513మందికి మొదటి విడతగా 2012లో లస్కర్లుగా నియామకపత్రాలు అంజేశారు. రెండోవ లిస్టు అ ప్రూవల్ చేయాలని ఎంఎల్ఏ, ఎంపి స్థానిక నాయకులు వెంట తిరిగినప్పటికి ఫలితం లేకపోయింది. కొంత మంది అనారోగ్యాల వలన మరణిస్తున్నారు. ఇప్పటికైన నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు, బంగ్లా, పగిడ్యాల, నందికొట్కూరు, కొత్తపల్లి మండలాల నీటి ముంపు నిరుదో య్యగులకు ఉదో య్యగ అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాని కోరుతున్నారు.

## రైతులే అజమాయిషీగా.. సాగునీటి ఎన్నికలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రైతుల ఓటర్ల జాబితాలను సిద్ధం చేసారు.. నవంబరు 11వ తేది నుండిఓటర్ల దరఖాస్తులు పరిశీలన, అభ్యంతాల స్వీకరణ పూరి చేసారు.. గ్రామాల వారీగా నీటి వినియోగదారుల జాబితాలను విడుదల చేసారు.తుఫాన్ల నేపథ్యంలో గత నెలలో జరగవలసిన సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసింది..కాగా బుధవారం నూతనంగానోటిఫికేషన్ విడుదల చేసింది..సాగు భూమికి శిస్తు కడుతున్న రైతులందరికీ ఓటు హక్కు తప్పనిసరిగా ఉంటుందని అధికారులు స్పష్టంచేసారు.. రైతులు వారికి అందుబాటులో ఉండే సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలలో ఓటర్ల జాబితాలుసిద్దంగా ఉంచారు.. జాబితాలో రైతు తమ ఓటు ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోవచ్చని తెలుపుతున్నారు.. అయితే కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావటంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీటి సంఘాలకు ఎని నకలు నిర్వహించాలని నిర్ణయించారు..అందులో భాగంగానే తొమ్మిదేళ్ల తరువాత ఎని నకల నిర్వహణ కోసం ఉత్తర్వులు ఇచ్చారు.. సాగునీటి సంఘాల ఎని నకలు మూడు దశల్లోజరుగుతాయి..మొదటి విడతలో నీటి సంఘాలకు ఎని నకలు నిర్వహిస్తారు..ఈ ఎన్నికల ద్వారా 6 గురు డైరెక్టర్లను ఎన్నుకుంటారు.. ఈ 6 గురు డైరెక్టర్లలో నుంచి ఓ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడులను ఎను నకుంటారు.. రెండో విడతలో నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులకలసి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులను ఎన్నుకుంటారు.. ఇక మూడో విడతలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు కలసి జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను ఎన్నుకుంటారు.. ఈ కమిటీల పర్యవేక్షణలో కాలువల్లో డ్రైనేజీ వ్యవస్థ, పూడికతీత, మట్టితొలగింపు, పంట కాలువల ఆధునీకణ వంటి పనులు చేపడతారు..ఈ సంఘాల ఎన్నికల్లో తమవారినే గెలిపించుకునేందుకు పార్టీల నేతలుపావులు కదుపుతున్నారు..

## నంద్యాలలో వ్యభిచార గృహాలపై వరుసదాడులు

**నంద్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధిః**

రెండవ పట్టణ పోలీసుల పరిధిలో వ్యభిచార గృహాలపై ఉక్కుపాదం మోపిన టూటౌన్ సిఐ ఇస్మాయిల్. ఎస్పీ అదేశాలతో అసాంఘీక కార్యకలాపాలపై టూటౌన్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. గుడ్‌షెప్పర్డ్ స్కూల్ సమీపంలో వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి విటులను అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలు ఎక్కడ జరిగినా పోలీసులకు తెలియజేయాలని సిఐ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఇలాంటి అసాంఘీ కార్యకలాపాలుచేపడితే తాట తీస్తామని సిఐ హెచ్చరించారు.

## ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్‌లను తొలగించండి

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 11, ప్రభాతవార్తః**

నగరంలో రహదారుల విస్తరణ ప్రాంతాలతో పాటు వివిధ కాలనీల్లో రహదారిపై అడ్డంగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తరలించాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. బుదవారం విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి కమిషనర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆనంద్ థియోటర్ సమీపంలో బంగారు పేట, కిసాన్ ఘాట్‌రోడ్డు, మదర్‌థెరిసా కూడల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తరలించాలని కమిషనర్ తెలపగా విద్యుత్‌శాఖ ఎస్‌ఈఎస్ ఉమాపతి సానుకూలంగా స్పందించారు. అలాగే నరసింహారెడ్డి నగర్, రైల్వేస్టేషన్ సమీపంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో వెనుకభాగంలో రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రదేశాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫాం ఆయిల్ సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

**కొత్తపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్తః** ఫాం ఆయిల్ చెట్ల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని ఎంపీడీఓ మేరీ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామపంచాయితీలోని మజరా గ్రామ రైతులు సాగుచేసుకున్న ఫాం ఆయిల్ పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులు ఫాం ఆయిల్ సాగుకు ముందుకు వచ్చేవారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కొక్కెరంచలో ముగ్గురు, ఎదురుపాడు గ్రామంలో 5 మంది రైతులు ఫాం ఆయిల్ సాగుచేస్తున్నారన్నారు. ఈగ్రామాల్లో 20 ఎకరాల్లో సాగుచేస్తున్నారని తెలిపారు. వీటి సాగుద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. హార్టికల్చర్ శాఖ ద్వారా ప్రభుత్వ సబ్సిడీ, ఉపాధి హామి ద్వారా ఫిట్టింగ్, ప్లాంటింగ్ మెయిటెన్స్ ఖర్చులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాగుచేసుకోవాలన్న రైతులు ముందుకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఈసి శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్‌గా కిషోర్

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 11, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్‌గా కిషోర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన జి వెంకటరామిరెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే సెలవుపై వెళ్లారు. గత 15 రోజులుగా రెగ్యులర్ కమిషనర్ లేరు. అయితే గతంలో ఆళ్లగడ్డలో పనిచేసిన అనుభవం కలిగిన కిశోర్ బాధ్యతలు స్వీకరించడంతో రెగ్యులర్ కమిషనర్ కొరతతీరినట్లు అయింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఉంచిన బాధ్యతలు నెరవేరుస్తు ఆళ్లగడ్డ మున్సిపల్ పరిధిలోని అన్నిప్రాంతాల అభివృద్ధికి కృషిచేస్తానని తెలపారు.

## పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు అందజేత

**- దాతృత్వం చాటుకున్న టీచర్ నిరంజన్‌కుమార్**

**ఆదోనిలీగల్, డిశంబర్11, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పేద క్షయవ్యాధిగ్రస్థులకు బుధవారం ఉపాధ్యాయుడు నిరంజన్‌కుమార్ తనవంతుగా పోషకాహార కిట్లను అందజేసినట్లు వైద్యాధికారులు షేకున్‌భాను, బాలమురళీకృష్ణ తెలిపారు. టీచర్ నిరంజన్‌కుమార్ 10 మంది పేద క్షయవ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి రూ.1000 విలువచేసే పౌష్టకాహార కిట్లను అందించడం జరిగిందన్నారు. అలాగే ఆరు నెలల వరకు పౌష్టిహార కిట్లను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రూ.10 వేలు విలువ చేసే ట్యాబ్లెట్‌లను టీచర్ అందించడం జరిగిందన్నారు. ఆయనకు క్షయవ్యాధిగ్రస్తులు, వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీచర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకురావాలని పిలుపునిచ్చారు. పేద క్షయవ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి మంచి పౌష్టికాహారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. క్షయవ్యాధిగ్రస్తులు పూర్తిగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, మౌనిక, భాస్కర్, పద్మావతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**సిబెళగల్, డిసెంబర్11, ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారం కోసమ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదసు స్లు నిర్వహిస్తున్నట్లు కోడుమూరు నియోజకవర్గ స్పెషలాఫీసర్,కర్నూలు ఆర్డీవో వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సిబెళగల్ మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజలను ఉద్దేశించి ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని, ప్రజలు అర్జీల రూపంలో సమస్యలను తెలిపిన వెంటనే సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ శ్యామలా, డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తముడు, మండల సర్వేయర్ బాలనాయక్, వీఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సర్వేయర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్లను త్వరితగతిన పూర్తి చేయండి-పిడి

**కోవెలకుంట్ల డిశంబరు 11ప్రభాతవార్త**



మహాత్మ గాందీజీ జాతాయ ఉపాది పథకములో నిరా మ్మణము చేస్తు్న పశువుల షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పిడి జనార్ధనరావు అదేశాలు జారీ చేశారు. బుదవారము సాయంత్రము కోవెలకుంట్ల ఉపాది కార్యాలయంలో ఎపిలో శ్రీవిద్య అద్యక్షతన టెక్నికల్ అసిసెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లతో సమీక్ష సమావేషము నిర్వహిం చారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ పశువుల కోసం ఉపాది కింద నిర్మాణము చేస్తున్న షెడ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే హార్టికల్చరుకు సంబందించిన రైతులకు చెల్లించాల్సిన బిల్లులు వెంటనే చెల్లించే విదముగాచేయాలని చెప్పారు. అలాగే ప్రతి రోజు గ్రామాల్లో 50, 60 మంది ఉపాది కూలీలకు పనులు కల్పించాలని చెప్పారు.అలాగే 100రోజులు దగ్గ ర ఉన్న వారికి 100 రోజులు టార్గెట్ పూర్తి చేయించాలని చెప్పారు వీటితో పాటు ఉపాది కింద చేపట్టుతున్న గృహాలను పూర్తి చేయించాలని చెప్పారు. అలాగే ఇంకుడు గుంతలను యుద్ద ప్రాతిపదికను పూర్తి చేయించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో టెక్నికల అసిస్టెంటు జయబారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గులాంఅలియాబాద్‌లో గ్రామసభ



**బనగానపల్లె, డిసెంబర్11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని మండలంలోని గులాం అలియాబాద్ గ్రామంలో బుధవారం తహసీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ రీ సర్వే కార్యక్రమంలో భూములకు సంబంధించిన పలు సమస్యలు, వాటి పరిష్కారానికి భూ రీ సర్వే కార్యక్రమంలో సమస్యలు పరిష్కారమయ్యేలా రెవెన్యూ అధికారులు పనిచేస్తునా నరని గ్రామసభలో భూ సమస్యల పై రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన భూ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. వివిధ సమస్యల పై మూడు వినతులను స్వీకరించామన్నారు. రీ సర్వేలో జరిగిన లోపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతగాయత్రి, మురళీ, వీఆర్వోలు గోవిందప్ప, పుల్లయ్య, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు కృష్ణ నాయక్, నరసింహులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిపై కేసు నమోదు

**ఆదోనిటౌన్, డిశంబర్11, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఓ పీడీఎఫ్ ఫైల్ పేపర్ విలేఖరిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ బుధవారం విలేకరులకు తెలిపారు. విక్టోరియాపేటలోని బీసీ బాలికల హాస్టల్‌లోకి అనుమతిలేకుండా ప్రవేశించడంతోపాటు వార్డెన్ ప్రమీలమ్మను డబ్బులు డిమాండ్ చేశాడని వార్డెన్ సదరు విలేఖరిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## మహిళల అభివృద్ధికి అనేక పథకాలు

**పత్తికొండ,డిసెంబరు 11,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని ఏపిఎం సిసి సర్వేశ్వరప్ప,పిఓప బ్రహ్మయ్యలు అన్నారు. బుధవారం పట్టణంలో గురు రాఘవేంద్ర గ్రామైక్య సంఘం సమావేశంలో సంఘాల పనితీరు అప్పువసూళ్లు,ఓఎన్‌డిఎస్ సభ్యత్వం,వాటా,ధనము,స్త్రీనిధి పొదుపు వసూళ్లు ఉమెన్ ఎంటర్‌ప్రైజెస్ విషయాలపై చర్చించారు. గ్రామైక్య సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చిన్న వ్యాపారస్తులు,మహిళల శ్రేయస్సు కోసం వారు అభివృద్ధి చెందేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పెద్దకడుబూరు,డిసెంబరు 11,ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెద్దకడుబూరు మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం గత మూడు వారాలుగా కొనసాగుతుంది. క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ ఇంచార్జ్‌లు కార్యకర్తల ఇళ్ల దగ్గరకు వెళ్లి సభ్యత్వాలు నమోదు చేయిస్తున్నారు. బుధవారం మండల పరిధిలో కంబదహాల్,పెద్దకడుబూరు గ్రామాల్లో టిడిపి నాయకులు సభ్యత్వ నమోదు చేయించారు. కంబదహాల్‌లో టిడిపి సీనియర్ నాయకులు కొల్లు మునెప్ప,పల్లెపాడు మధు,యూనిట్ ఇంచార్జ్ హనుమన్న,అర్వ రామాంజనేయులు గ్రామంలో కార్యకర్తల చేత పార్టీ సభ్యత్వం నమోదు చేయించారు. అలాగే పెద్దకడుబూరులో టిడిపి సీనియర్ నాయకులు ఏసేపు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు భరోసాగా ఉంటుందని ఎవరైనా ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5లక్షల భీమా,వైద్య,విద్య,ఆరోగ్యం వంటి వాటిపై పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా సభ్యత్వం చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు-స్థానిక సంస్థల పాత్ర

**- రెండురోజుల పాటు శిక్షణ కార్యక్రమం**

**చిప్పగిరి,డిసెంబరు 11,ప్రభాతవార్త :** నేటి నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానిక సంస్థల పాత్ర అనే అంశంపై రెండురోజులు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అల్లాబకాష్,ఈఓపిఆర్‌డి బాలన్నలు తెలిపారు. బుధవారం చిప్పగిరిలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 10గంటలకు జరిగే శిక్షణ కార్యక్రమానికి మండలంలోని మండల స్థాయి అధికారులందరు,సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,గ్రామ సర్వేయర్లు,ఎం.ఎస్.ఎంలు హాజరు కావాలని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే సిబ్బంది,అధికారులు తమ ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డునకు అనుసంధానమైన మొబైల్ నంబర్ అవసరమని ఎందుకంటే టి.యం.పి పోర్టల్ నందలి హాజరు నివేదిక వేయాల్సి ఉందని ప్రతిఒక్కరు తప్పక హాజరు కావాలని కోరారు.

## జూటూరు, ఇస్కాల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పాములపాడు, డిసెంబర్ 11, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో జూటూరు, ఇస్కాల గ్రామంలో పొలం పిలుసో తంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ క్రాప్ ఇన్సురెన్స్ డిసెంబర్‌లో 15 లోగా చెల్లిం చాలన్నారు. రైతు సోదరులు అందరు మినుములు, శెనగలు, వేరుశెనగ, జొన్న పంటలు వేసిన రైతులు ఇన్సురెన్స్ కట్టుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి రైతులను కోరారు. మినుములో ఉన్నటువంటి చీడపీడల గురించి తెగుళ్ళ గురించి రైతులకు వివరించారు. సెంద్రీయ వ్యవసాయం గురించి చెబుతూ ఇంటికి కావాల్సిన పంటలను సేంద్రీయ వ్యవసాయంతో పండించాలని రైతులకు సూచించారు.

## బాల్యవివాహాలుచేయడం చట్టరిత్యానేరం

**- సిడిపిఓ కోటేశ్వరమ్మ**

**పగిడ్యాల, డిశంబరు 11,ప్రభాతవార్త :** బాల్యవివాహాలు చేసినవారు శిక్షార్హులవుతారనీ నందికొట్కూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ అన్నారు. స్థానిక స్త్రీశక్తిభవనంలో బుధవారం కిశోరివికాసంపై మండలస్థాయి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరిత్యానే రమనీ 18సంవత్సరాల యువతికి, 21సంవత్సరాలయువకుడికి వివాహంచేసినవారికి తల్లిదండ్రులకు గాని, వివాహంచేసేందుకు ప్రోత్సహించినవారికి, వివాహంచేసిన పురోహితుడికి కూడా శిక్షతప్పదన్నారు. 2సంత్సరాలుజైలుశిక్షతోపాటు ఒక లక్షరూపాయలు జరిమాన తప్పదన్నారు. కిశోరివికాసం, బాల్యవివాహాలు, లైగికదాడులు మెదలు అంశాలగురించి అవగాహనకల్పించడం జగుతుందన్నారు. జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించిన అనంతరం మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణపొందినవారు బాల్యవివాహలు, లైగికవేదింపులు చేసినవారు ఎలాంటి శిక్షార్హులు అవుతారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఫోన్‌ద్వారా సమాచారం అందజేస్తే చట్టప్రకారం సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్ మోహన్ మాట్లాడుతూ బాల్యవివాహలు చేయడంవల్ల అనారోగ్యాలభారిన పడి ఇబ్బందులకు ఉరవుతారనీ సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్, ఎంఈఓ -1పి.సుభాన్, ఎంఈఓ -2 మురళీమోహన్‌రెడ్డి, డాక్టర్ మోహన్, ఎపిఓ కళావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, వేల్పేర్ అసిస్టెంట్ గణేష్, పిహెచ్ఎన్ మల్లేశ్వరి, మోడల్‌స్కూల్ టీచర్ కిరణ్మయి,ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవద్గీత జయంతి వేడుకలు

**- విద్యార్థులకు భగవద్గీత పుస తకాలు పంపిణీ.. - వెల్దుర్తిలో శౌర్యదివస్ బైక్ ర్యాలీ..**

**వెల్దుర్తి,డిసెంబర్11,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హారిసింహానాయుడు ఆధ్వర్యంలో భగవద్గీత జయంతిని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా హారిసింహానాయుడు మాట్లాడుతూ శాంతియుతమైన,సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి మానవులందరికీ భగవద్ గీత ఉపయోగపడుతుందన్నారు.వెల్దుర్తి,లద్దగిరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో టిటిడి ముద్రించిన భగవద్గీత పుస్తకాలను భగవద్గీత జయంతి సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ,ధర్మపరిషత్ అధ్యక్షులు మల్లువెంకట్‌రెడ్డికి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హారిసింహానాయుడు,ప్రముఖ క్రికెటర్ శ్రీకాంత్,లెక్చరర్ నాగమద్దిలేటి,బాలు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**-వెల్దుర్తిలో శౌర్యదివస్ బైక్ ర్యాలీ.. :** విశ్వహిందూ పరిషత్,భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గీతా జయంతి,శౌర్యదివస్ ర్యాలీని అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.హనుమాన్ జంక్షన్ నుంచి రాములవారి దేవాలయం వరకు శ్రీరామ నామస్మరణ పఠిస్తూ భక్తులు,ఆర్యవైశ్యసంఘం,బిజెపి నాయకులు శౌర్యదివస్ బైక్ ర్యాలీ చేశారు.అనంతరం సాముహిక హారతితో బైక ర్యాలీ ముగించారు.ఈ కార్యక్రమంలో అభయాంజ నేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు,ఆధ్యాత్మికవేత్త లక్ష్మీరెడ్డి,హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హారిసింహానాయుడు,బిజెపి నాయకురాలు శాంతి,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర,జిల్లా నాయకులు ఏ.కిరణ్,గోల్డ్ శేషు,సుప్రియ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ తీరుపై మండిపడ్డ స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్

**పత్తికొండ,డిసెంబరు 11,ప్రభాతవార్త :** ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కర్నూలు నుండి అప్ అండ్ డౌన్ చేస్తున్నందుకు స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మస్తానయ్య తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం పాఠశాల పరిస్థితులు,రికార్డులను ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులను వసతులు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఉద్యోగాలు సక్రమంగా చేయకపోతే ఇంటికి వెళ్లిపోవచ్చని అన్నారు.

## ఈ నెల 13న జరిగే ఛలో నంద్యాల జయప్రదం చేయండి

**నందికొట్కూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:** వై.ఎస్.ఆర్.సి.పి. అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రైతులకు అండగా ఈ నెల 13న చేపట్టే ఛలో నంద్యాల కార్యక్రమాన్ని జయప్రదదం చేయాలని నాయకులు కోరారు.బుధవారం రాష్ట్ర నాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నియోజకవర్గం సమన్వయ కర్త డా.దారా సుధీర్ ఆదేశాల మేరకు ఛలో నంద్యాల పోస్టర్లను స్థానిక నాయకులు విడుదల చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు రైతుల పట్ల దగా చేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వవైఖరిపై కలెక్టరేట్ వరకు ర్యాలీ చేసి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని, కావున రైతులకు మద్దతుగా చేయబోయే ఈ కార్యక్రమాన్ని వైకాపా పోరాటాన్ని విజయవంతం చేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పుల్యాల నాగిరెడ్డి వైసిపి టౌన్ అధ్యక్షుడు మన్సూర్ అహ్మద్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా మల్లారెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, ఉపేంద్రరెడ్డి, శ్రీకాంత్, చింతా విజ్జి, నాగశేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి గోశాలకు వరిగడ్డిని బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో అందజేసిన సయ్యద్ అబ్బాస్

**- గోవులకు పశుగ్రాసం అందజేసిన సయ్యద్ అబ్బాస్‌ను అభినందించిన బీసీ ఇందిరారెడ్డి టంగుటూరి శీనయ్య**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త:** నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీకి అలవాటుపడి ప్రజలు పర్యావరణాన్ని చాలా వరకు కలుషితం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ వాడకాన్ని బనగానపల్లె పట్టణంలో అరికట్టి హరిత పట్టణంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి సంకల్పించారు. అదే విధంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో గోవులు సంచరిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడమే కాకుండా ప్లాస్టిక్ వస్తువులను సేవించి ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది. ఈ విషయమై గోవుల యజమానులకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికి వారిలో ఎలాంటి స్పందనలేదు. దీంతో బీసీ ఇందిరారెడ్డి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సహకారంతో పట్టణంలోని గోవులను యాగంటి గోశాలకు తరలించడం జరిగింది. తాజాగా బుధవారం సయ్యద్ అబ్బాస్ ఎనిమిదెకరాల్లోని నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డిని బీసీ ఇందిరారెడ్డి, టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన సయ్యద్ అబ్బాస్‌ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో గోసంరక్షణ కొరకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, వంకదారి ప్రసాద్, ఎర్రబోలు శరత్ కుమార్‌రెడ్డి, టీచర్ నాగరాజు, బొబ్బల సుబ్బారెడ్డి, టీఎన్ఆర్ రెడ్డి, పసుల ఉసేని, బచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

**- మాజీ సర పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన వెంకటరామరాజు సేవలు చిరస్మరణీయమని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. వసుధ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడం జరిగిందన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు రూ.30వేలు విలువచేసే చెక్కులను ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు సేవగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. అలాగే వసుధ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దీనికి టంగుటూరి శీనయ్య సహకారం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు గతంలో పుస్తకాలు, ఉపకార వేతనాలు తదితర సామాగ్రిని అందించడమే కాకుండా నిరుపేదలు అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే స్థోమతలేని వారికి బాసటగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ నాగేంద్రారెడ్డి, టీచర్ నాగరాజు, యనకండ్ల ఖాదర్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో డీలర్‌షాపు ఏర్పాటు చేయాలి

**సూగూరు(మంత్రాలయం),డిసెంబర్ 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఉన్న ఎస్‌సి కాలనీలో నూతన డీలర్‌షాపును ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన ఎస్‌సి కాలనీ వాసులు నాగరాజు,హనుమన్న,నరసింహులు బుధవారం తహశీల్దార్ సల్కాపురం రవిని కోరారు.ఈ మేరకు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రేషన్‌షాపులు ఎస్‌సి కాలనీకి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్నాయన్నారు.రేషన్ సరుకులు తీసుకోవాలంటే వృద్ధులు,వికలాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున మామీద దయవుంచి ఎస్‌సి కాలనీలోనే రేషన్‌షాపు ఏర్పాటుచేసి ఆదుకోవాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో గాబ్రియేలు,తోటయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర వాసికి జ్యోతిష్య శిరోమణి అవార్డు

**మంత్రాలయం,డిసెంబర్ 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామవాసి అయిన పురోహితులు శ్రీ ఫణీంద్రజోషికి టిటిడి ఆధ్వర్యంలోబుధవారం జ్యోతిష్య శిరోమణి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానం ఆడిటోరియంలో ఈ అవార్డును ప్రధానం చేశారు.ఎస్‌ఎస్‌లైవ్ ఆస్ట్రోవారు జరిపిన జ్యోతిష్య మహాసభలో పురోహితులకు అవార్డును అందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఫణీంద్రశర్మ వారి గురువులకు,మాతృమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తుంగభద్ర పురోహితులకు ఈఅవార్డు రావడం చాలా ఆనందదాయకమని బ్రాహ్మణ పండితులు పేర్కొన్నారు.

## రహదారులకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలి

**నందికొట్కూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని విద్యాస సంస్థలకు వివిధ చోట్ల కట్టిన ఫ్లెక్సీల వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటిని తొలగించాలని ఏ.బి.వి.పి. నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా ఏబివిపి నాయకులు మౌలాలి, బన్నీ, దత్తు మాట్లాడుతు ఫ్లెక్సీల వాహానాదారులకు రస్తా సరిగా కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పంధించి వెంటనే వాటిని తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

**గోనెగండ్ల డిసెంబరు 11 ప్రభాతవార్త**

భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహశీల్ధార్ కుమారస్వామి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పంచాయతీ కార్యాలయం దగ్గర రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలలో జరిగిన పొరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ అక్ష్యం అని అన్నారు.గ్రామంలో ఈ సభకు రైతులు,ప్రజలు హాజరయ్యారు.గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు.మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్,రీ సర్వే డీటీ శిరిషా,జనార్ధన్‌రావు,ఆర్ఐ రామకృష్ణ,మలాంగ్,సుభాన్,అనిల్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పై సామాజిక తనిఖీ



**సిబెళగల్, డిసెంబర్11, ప్రభాతవార్త:** సిబెళగల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని ఎంపిడివో రాణెమ్మ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం పీడీ వెంకటరమణయ్య బుధవారం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో 2023-2024 సంవత్సరానికి సంబం ధించి సిబెళగల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పై అధికారులకు, ప్రజలకు చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన తనిఖీల్లో భాగంగా రికవరీలు, పెనాల్టీలు ఏమైనా ఉంటే ప్రజలకు డి స్ట్రిక్ రిసోర్స్‌పర్సన్స్ చదివి వినిపించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల నుంచి రికవరీలు రూ.49,390లు కాగా, పెనాల్టీలు రూ.47,500లు ఉన్నట్లు ఉపాధిహామీ పీడీ వెంకటరమణయ్య తెలిపారు. అలాగే మేటీలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఈసీలకు, ఉపాధి సిబ్బందికి చేపట్టబోయే పనుల్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నిస్పక్షపాతంగా వ్యవహరించి పనులు చేపట్టాలని వారికి సూచించారు. ఇక జరగబోయే పనుల్లో అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్‌పర్సన్ విజయ్‌భాస్కర్, ఏపీడీలు లోకేశ్వర్, అలిపీరా, మాధవీలత, ఉపాధిహామీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండుగ నిధులతో అమడగుంట్లను దశ దిశ మార్చేస్తా ..!

**కోడుమూరు,డిసెంబర్ 11, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం పల్లెలను అభివృద్ధిని సాధించేందుకు పల్లె పండుగ కార్యక్రమం ద్వారా విడుదల చేస్తున్న నిదులతో అమడగుంట్ల గ్రామాన్ని దశ దిశను మార్చేస్తామని సర్పంచ్ వరలక్ష్మీ అన్నారు. గ్రామంలో ఇది వరకే తాము చేపట్టే 42 పనులకు ప్రతి పాదనలు తయారు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయామని, వీటిలో ప్రస్తుతం 32 పనులకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయన్నారు. ఈ పనులకు విడుదలైన నిధులతో 8 పనులను చేపట్టేందుకు తాము గ్రామ పంచాయతీ తీర్మాణాలతో పనులను ప్రారంభించామన్నారు. అయితే తాము గ్రామంలోని హరిజన వాడ, సుంకులమ్మ చేనుకు వెళ్లే రహదారితో పాటు, రామాలయం, శ్రీవెంకటేశ్వర స్వామి గిడి దగ్గర,మద్దిలేటి స్వామి ఆలయం దగ్గర మురకి కాల్వలు,సి.సి రోడ్లు పనులు చేపట్టుతున్నామన్నారు. గతంలో ఈ నియోజకవర్గంకు ప్రాతినిద్యం వహించిన ప్రజాప్రతినిధులు అమడగుంట్లలో అధ్వాన్నంగా మారిన రోడ్ల పరిస్థితిని చూశారు తప్పా .. ఆ తరువాత వాటికోసం ఏనాడు రోడ్ల పనులకు నిధులను విడుదల చేయించలేదన్నారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం గ్రామాలాభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులతో తామూ ప్రతిపాదించిన పనుల్నీ చేపట్టి అమడగుంట్లను అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. అయితే తాము చేపట్టే అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక గిట్టని వారు తమ పాలనతో జరిగే అభివృద్ధి పనులకు ఆటంకం కల్గిస్తున్నారని, ఇలాంటి అడ్డంకులు ఎన్ని సృష్టించినా .. ప్రభుత్వం సూచనల మేరకు తమ పంచాయతీ పాలకవర్గంతో పనులను చేపడుతామన్నారు.

# గ్రామాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం..!

- రూ.10లక్షలతో సిసిరోడ్లు ప్రారంభం
- టిడిపి యువ నాయకులు పోతురాజుల రాముడు



**చిప్పగిరి,డిసెంబరు 11,ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి యువ నాయకులు పోతురాజుల రాముడు,చిప్పగిరి ఎంపిటిసి ఎల్లంకి రజని,నాయకులు జనార్ధన్ స్వామిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో స్థానిక పెద్ద మంచి ట్యాంక్ నుండి నూతన గ్రంథాలయం వరకు రూ.10లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు వారు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్న లక్ష్యంతో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కనబరిచారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో సిసిరోడ్ల నిర్మాణ పనులను చేపట్టేందుకు నిధులు కేటాయించారని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సహకారంతో చిప్పగిరి మండలంలోని మొత్తం రూ.3కోట్ల84లక్షల నిధులు మంజూరు కావడం హర్షణీయమన్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రం చిప్పగిరిలోనే రూ.60లక్షలతో సిసిరోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వారు వివరించారు. దీంతో సిఎం చంద్రబాబునాయుడుకు మరియు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముందుముందు ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సహకారంతో అన్ని వీధులలో సిసిరోడ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పావని,టిడిపి నాయకులు కొండ గోవిందు,తలారి చిన్న పెద్దన్న,గద్దల మల్లికార్జున,బూత్ కన్వీనర్లు ఎల్లంకి అశోక్,వీరాంజనేయులు,ఆర్ క్లింటన్,కత్రిమాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**హొళగుంద,డిసెంబరు 11,ప్రభాతవార్త:** భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులని తహశీల్దార్ సతీష్,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెరణికి గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై 12 అర్జీలు అందాయన్నారు. గ్రామంలో కొంతమంది ప్రజలు వలసలు వెళ్లారని వలసలు వెళ్లిన వారు గ్రామానికి వచ్చిన తర్వాత రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇదిలావుండగా ఈ రెవెన్యూ సదస్సులో వైసిపి,టిడిపి వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ ఉన్నప్పుడు సర్పంచ్ రావాలని అయితే సర్పంచ్ తనయుడు హాజరు కావడం ఏమిటని టిడిపి నాయకులు ప్రశ్నించారు. అయితే మీరు ఏ పదవిలో ఉన్నారని ఈ సదస్సుకు వచ్చారని సర్పంచ్ తనయుడు ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎవ్వరిని కూడా కించపరచలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని సర్పంచ్ తనయుడు అన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంతో ముమ్ముందు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు,సర్వేయర్లు,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలి

-ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ కమీషనర్ హనుమంతురావు



**మాధవరం (మంత్రాలయం), డిసెంబరు 11, ప్రభాతవార్త:** చెక్‌పోస్ట్‌ల గుండా అక్రమంగా తరలివెళుతున్న మద్యం,బియ్యం తదితర అక్రమ రవాణాలపై ఎక్సైజ్‌శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ కమీషనర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్‌లో సిసి కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అంటూ ఆరాతీశారు. చెక్‌పోస్ట్ కార్యాలయం మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్ట్‌లో ప్రతినిత్యం అధికారులు అప్రమత్తంగా తమ విధులు నిర్వహించాలన్నారు. మద ్యం, రేషన్‌బియ్యం, గంజాయి, నాటుసారా, విలువైన వస్తువుల అక్రమ రావాణాను అరికట్టాలన్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వీరివెంట సిఐలు చంద్రశేఖర్‌నాయుడు, జయరాంనాయుడు సిబ్బంది మహ్మద్,రమణబాబు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఆధునాతన పరికరాలతో వైద్యం



**నంద్యాల హాస్పటల్,డిసెంబర్ 11,ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో ఆధునాతన పద్దతిలో శస్త్ర చికిత్స చేసే విధానము.దీని వలన రోగికి ఆపరేషన్ చేసే కోత లేకుండా తొందరగా అనగా 24 గంటలలో పేషెంట్ కోలుకొని ఇంటికి పోవచ్చునని సర్వజన ఆస్పత్రి వైద్యాధికారి డా.యం.డి.జిలాని తెలిపారు. బుధవారం నూతన పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రోగి మేలుకోరి ఇటువంటి పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇది చాల శుభపరిణామము అని ఆయన తెలిపారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుంని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు..

## సచివాలయంలో బూజు దులపని పంచాయతీ సిబ్బంది

**హొళగుంద,డిసెంబరు 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెరణికి గ్రామ సచివాలయంలో పంచాయతీ సిబ్బంది బూజు దులపకుండ,కసువు,చెత్తను తొలగించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు ఇన్‌కమ్,క్యాస్ట్,జనన,మరణ తదితర ధృవపత్రాల కోసం సచివాలయానికి వెళితే అక్కడ పంచాయతీ కార్యదర్శి లేక,సిబ్బంది లేక నిరాశగా వెనుదిరుగుతున్నారు. దీంతో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామస్తులు తమ పనులను వదులుకుని ఎల్లార్తి లేదా హొళగుందకు రావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సచివాలయంలో ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్ ఉన్నా ప్రయోజనం లేదని,ప్రింటర్లు,సిస్టం పనిచేయడం లేదని ఉన్నతాధికారులకు చెబుతున్నా ఎవ్వరు పట్టించుకోవడం లేదని వాపోయారు. గత కొన్ని నెలలుగా సచివాలయ సిబ్బంది ఎవ్వరు రాకపోవడంతో దుమ్ము,ధూళి పేరుకుపోయిందని చెత్తను తొలగించే నాథుడే కరువయ్యాడని మండిపడ్డారు. ఇది సచివాలయమా..చెత్త కుంపనా..అని ఆ గ్రామ టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సచివాలయ సిబ్బంది సచివాలయంలో ఉండేవిధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..!



**హొళగుంద, డిసెంబరు 11,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమ వుతుందని ఎల్లార్తి గ్రామ తెదేపా నాయకులు ప్రహ్లాదప్ప,గాది,శంకరి,మాల రామప్ప,హరిజన, మహిళా తెదేపా నాయకులు,కార్యకర్తలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న నూతన సిసిరోడ్డు పనులకు భూమి చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు గ్రామంలోని దర్గా ఆవరణలో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఐసి క్యాంపింగ్ ఏర్పాటు



**నంద్యాల హాస్పటల్,డిసెంబర్ 11,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నివారణ వారి ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నివారణ యూనిట్ వారి సలహాల మేరకు డాక్టర్.శారదభాయ్, అడిషినల్ డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఐసి క్యాంపింగ్ ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు స్టాల్ ప్రారంభం చేసి అందరికి తెలియాలి అని ఒక నినాదంతో హెచ్ఐవి లేని సమాజాన్ని నిర్మించాలని తెలిపారు వరల్డ్ ఎయిడ్స్ డే సంధర్భంగా ఈ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెల చివరి వరకు ఉంటుందని వారు తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్లకు, హామాలీలకు, యువతకు ప్రజలకు మెటీరియల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ మహిళా మండలి పి యు యూనిట్ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటసుబ్బయ్య, ఎం.ఈ.సి.ఏ.అభిషేక్, ఏఎన్ఎం భాగ్యమ్మ, ఓఢభ్యాస్ రామలక్ష్మి, నాగేంద్ర, జయంతి, కమలాకర్, రూతమ్మ, ట్రాఫిక్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ,ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం..

**దేవనకొండ,డిసెంబరు 11,ప్రభాతవార్త :** మండలంలో రైతాంగ,ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ,వీరశేఖర్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండలో మూగితాత దర్గా కమ్యూనిటీ భవన ఆవరణలో సిపిఎం మండల మహాసభలు ఆ పార్టీ నాయకులు సూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు సిపిఎం జెండావిష్కరణ చేశారు. అమరులైన సిపిఎం పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి,పల్లెదొడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి శ్రీరాముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ ప్రాంగణం నుంచి రహదారుల గుండా ర్యాలీ నిర్వహించి బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిపిఎం పార్టీని మండలంలో అన్ని గ్రామాల్లో విస్తరింప చేసుకుని బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాఘవరెడ్డి,పరమేశు,యూసుఫ్ భాష,మహబూబ్ భాషా,శ్రీనివాసులు,హమాలీ నాగేషు,పి కోటకొండ,తెర్నేకల్లు,దేవనకొండ,పల్లెదొడ్డి తదితర గ్రామాల సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్



**వెలుగోడు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** మండలంలోని మోత్కూరు నందు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ ఎన్నికల అఫీసర్ ఏవో పవన్ కుమార్ విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కలెక్టరు ఉత్తర్వుల మేరకు మండలలోని అన్ని నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు 14వ తేది నిర ్వహిస్తున్నట్లు వాటికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14న ఉదయం 8 గంటలకు ఎంపీపీ స్కూల్ మోత్కురు నుందు నిర్వహించే వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో రైతులు వారి యొక్క గుర్తింపుకార్డుతో ఓటు వినియోగించుకోవాలని కోరారు. నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో ఏకాభిప్రాయం ద్వారా ప్రాధేశిక నియోజకవర్గ సభ్యుడు ఎంపికయితే ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించే ప్రొత్సాహక మంజూరుతో పాటు ప్రాదేశిక నియోజకవర్గం ప్రొత్సాహపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారులు పవన్‌కుమార్, కిషోర్‌కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో పతకాలు సాధించిన కెవిఆర్ కళాశాల విద్యార్థినీలు



**కర్నూలు విద్య, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ఈనెల 8న కిడ్స్ వరల్డ్ రోశయ్య కమ్యూనిటి హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో 36 పతకాలు సాధించినట్లు కెవిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్ తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఉషా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మహిళలకు ఆత్మరక్షణ కొరకు ఆరోగ్యం కొరకు తోడ్పడుతుందని ప్రతిరోజు ప్రతిరోజు క్రమం తప్పకుండా అభ్యాసం చేయాలన్నారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థినీలకు అభినందనలు తెలుపుతూ పతకాలతో పాటు ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ డిపార్టుమెంట్ డా.కే విష్ణువర్ధన్, ఫిజికల్ డైరెక్టరు పి మౌనిక పాల్గొన్నారని మాస్టర్ టి శ్రీనివాసులు తెలిపారు.

## తొలగించిన పెన్షన్లను పునరుద్దరించాలి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు వచ్చే పెన్షన్లను తొలగించడం బాధకరమని, కొత్తపెన్షన్లు మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షులు మీసాల సుమలత కోరారు. బుధవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట తొలగించిన వృద్దుల పెన్షన్లు పునరుద్దరించాలని, 50 ఏళ్ల పైబడిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన వారికి కొత్తపెన్షన్లు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మేనేజరు చిన్నరాముడుకు వినతిపత్రం అందజేవారు. ఈసందర్భంగా మీసాల సుమలత మాట్లాడుతూ వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళ, కళ్లుగీతా కార్మికులు కిడ్నీవ్యాధి గ్రస్థులు హెచ్ఐవి బాధితులకు పెన్షన్ జీవనాధారమని తెలిపారు. తొలగించిన వృద్దుల పెన్షన్లు తక్షణమే పునరుద్దరించాలన్నారు కార్యక్రమంలో శేషమ్మ, బిషమ్మ, రాముడు, నాగన్న, శాలిమియా సలీం తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో కౌమార బాలికలకు అవగాహన సదస్సు



**నంద్యాల టెక్కె, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం ఎన్‌జిఓ కాలనీలోని గురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం కౌమార బాలికల కోసం ప్రత్యేక అవగాహన సదుస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డా.మధుసూదన్‌రావు అధ్యక్షతన మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డా.నెరవాటి అరుణకుమారి నిర్వహణలో జరిగిన ఈసదస్సులో రుతుక్రమంలో పాటించాల్సిన పరిశుభ్రత విధానాలు, రుతుక్రమంలో వచ్చే ఇబ్బందులు, మంచి స్పర్శ, చెడు స్పర్శలను గుర్తించడం, రక్తహీనతలకు లోనుకాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి సదస్సులో పాల్గొన్న బాలికలకు అవగాహన కల్పించారు. ఈసదస్సులో మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డా.అరుణకుమారి కార్యదర్శి డా.సుసుమతో పాటు డా.అనుషా, డా.శ్రీవాణి సంపత్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలి



**కొత్తపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఈసీ శ్రీనివాసులు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు సరిపడ కొత్త పనులను గుర్తించాలన్నారు. గుర్తించిన పనులకు ఎస్టీమేషన్ వేయాలని సూచించారు. మండలంలోని 12 గ్రామ పంచాయితీల్లో జాబ్‌కలిగిన ప్రతి కుటుంబానికి అడిగిన వెంటనే పనులు కల్పించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్‌లు కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్విజ్ కాంపిటీషన్ పోటీల్లో విద్యార్థినికి రెండో ర్యాంక్



**గడివేముల, డిశంబర్11, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన గడివేముల లోని కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.ధరణి కౌశల్-2024 క్విజ్ పోటీల్లో జిల్లాస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రుబీనా తెలిపారు. బుధవారం విద్యార్థిని స్థానిక పాఠశాలలలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రుబీనా మాట్లాడుతూ కౌశల్-2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ధరణి క్విజ్ కాంపిటీషన్‌లో జిల్లాస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్విజ్ పోటీల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## రైతుల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కోడుమూరు,డిసెంబర్ 11, ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని లద్దగిరి సర్పంచ్ పట్టెపాముమంతు అన్నారు. బుధవారం కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రైతులు గత ప్రభుత్వ హయంలో అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వ హయంలో రైతుల ముంగిటకే వారి సమస్యలను సభల్లోనే పరిష్కారం చేసుకునేందుకు అవకాశాలు కల్పించిందన్నారు. ఇలాంటి సదస్సులను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన లభిస్తుందన్నారు. రైతుల నుంచి సమస్యల గురించి సభ దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లద్దగిరిలో నిర్వహించిన సదస్సులో 78 మంది రైతులు వారి భూసమస్యల గురించి విన్నవించుకున్నారన్నారు. వీటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం సమావేశంలో గ్రామానికి చెందిన దేవరాజు అనే రైతు లద్దగిరి గ్రామంలో రైతుల సమస్యలపై ఇక్కడ ఉన్న విఆర్వోలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారన్నారు. ఈ సమస్యపై తాహశీల్దార్ స్పందించారు. తాను రైతులు,ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ స్థాయి అగ్రికల్చర్ ఎడిఏసాలురెడ్డి, విర్వోలు షేకన్న,మదు,పాండురంగ,బీరప్ప, సర్వేయర్లు రవికుమార్,మాదన్న ,రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బల నాగలక్ష్మమ్మ మృతికి నివాళులర్పించిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కరెంట్ ఆఫీస్ ఏరియాకు చెందిన బొబ్బల మహేశ్వరరెడ్డి మాతృమూర్తి బొబ్బల నాగలక్ష్మమ్మ(74) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి బుధవారం వారి నివాసం వద్దకు వెళ్లి నాగలక్ష్మమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బీసీ రాజారెడ్డి వెంట స్థానిక తేదేపా నాయకులు ఉన్నారు.

## నేడు మెగా జాబ్‌మేళా



**బనగానపల్లెరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని యాగంటిపల్లె రహదారిలో గల నెహ్రూ సీబీఎస్ఈ హైస్కూల్ నందు రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర ్సన్ బీసీ ఇందిరారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని కావునా 10, ఇంటర్, డిగ్రీ చదివిన ప్రతిఒక్క నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ జాబ్‌మేళాలలో దాదాపు 30 కంపెనీలు పాల్గొంటాయని ఆమె తెలిపారు.

## కొలిమిగుండ్ల నుండి శబరిమలకు తరలివెళ్లిన అయ్యప్పమాలాధారులు



**కొలిమిగుండ్ల, డిసెంబర్11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శివాలయం నుండి బుధవారం ఉదయం 41రోజులు మాలధరించి భక్తిశ్రద్దలతో అయ్యప ్పస్వామికి పూజలు నిర్వహించి శబరిమలకు ఇరుముడి కట్టుకుని 50 మంది అయ్యప్ప భక్తులు బయలుదేరి వెళ్లారు. శబరిమలకు వెళ్లిన వారిలో గురుస్వామి జయరాముడు, సాయి, ఉలువల ప్రసాద్, శ్రీరంగ ప్రసాద్‌లతోపాటు మరో కొంత మంది అయ్యప్పమాలాధారులు వెళ్లినట్లు వారు తెలియజేశారు.

## బాధితా కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**కౌతాళం, డిశంబర్11, ప్రభాతవార్త;** కౌతాళం గ్రామానికి చెందిన డి.రఘురామ ఈనెల 3వ తేదీన పాముకాటుకు గురై మృతిచెందాడు. డి.రఘురామ కౌతాళంలోని సహకార సంఘంలో రుణం పొందాడని, రుణం పొందినప్పుడు జనతా యాక్సిడెంట్ పాలసీ చేయించినట్లు సహకార సంఘం పీఏసీ రామరాజు, సీఈఓ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం బాధితా కుటుంబ సభ్యులకు మంజూరైన రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును అందించినట్లు చెప్పారు. రఘురామ మృతి బాధాకరమన్నారు. సహకార సంఘంలో రుణాలు పొందిన వారికి ఇన్సూరెన్స్ చేయిస్తామని, ఆపద సమయాల్లో బాధితా కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహలు చేస్తే దండన తప్పదు




**ప్యాపిలి డిసెంబరు11(ప్రభాతవార్త):** బాల్యవివాహలు చేయడం నేరమని, బాల్యవివాహలు చేస్తే దండన తప్పదని ఈవోఆర్డీ బాలక్రిష్ణుడు, ఎంఈవో వెంకటనాయక్ అన్నారు. మండల కార్యాలయంలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహలు చేయడం మంచిది కాదని, బాలికలను ఉన్నతవిద్యను చదివించాలని కోరారు. బాల్యవివాహల సమాచారాన్ని అధికారులకు అందించాలని, సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. బాలికల సంరక్షణ కోసం బేటిబచావో బేటిపడావో కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యతోనే ఉన్నతస్థానాలను సాధించవచ్చని, నేడు బాలికలు కూడ చదువులో ముందుకు వెళ్ళాలని సూచించారు. బాల్యవివాహల వల్ల కలిగే అనర్ధాలపై తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టరు శ్రీవాణి, సిడిపివో షంషద్‌బేగం, సూపర్‌వైజర్లు శోభారాణి, పద్మావతి, రాధామ్మ, అరుణాకుమారి, దేవకృప, శంకుతల, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## నిరసన కార్యక్రమం పోస్టర్లు విడుదల.. వైసిపి ఇంచార్జ్ బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి ప్రభుత్వం పై నిరసనగా ఈనెల 13న కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించే నిరసన కార్యక్రమం పోస్టర్లను పట్టణంలోని శిల్పా ఎస్టేట్ నందు పార్టీ అధ్యక్షులు జగన్ మెహన్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మిగనూరు వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక విడుదల చేశారు. ఈసంధర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి ప్రభుత్వంపై రైతులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా 13వ తేదిన కలెక్టర్ల కార్యాలయాల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమం యొక్క పోస్టర్లను విడుదల చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ ఏడాదికి రూ.20 వేలు ఇస్తామంటూ రైతులతో ఓట్లు వేయించుకొని వారిని దగా చేసిన మోసం చేసిందన్నారు. ఖరీఫ్ ముగిసింది, రబీ వచ్చింది అయినా అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహయం అందక రైతులు గగ్గోలు పెడుతున్న బడ్జెట్లో రూ.10,700 కోట్లు పెట్టాల్సి ఉండగా దాని ప్రస్తావనే లేదన్నారు. కావున ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రుద్రగౌడ్, బసిరెడ్డి, నజీర్ ఆహ్మాద్, సునీల్ కుమార్, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## రైతులు వ్యవసాయంలో రాణించాలి

**గడివేముల, డిశంబర్11, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి వ్యవసాయ రంగంలో రాణించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని కొర్రపోలూరు, బిలకలగూడూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీ-2024 నుంచి రైతులే స్వయంగా పంటల బీమాకు ప్రీమియం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈనెల 15వ తేదీలోపు ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. వన్‌బీ, బ్యాంకు ఖాతా, పంటల బీమా దరఖాస్తు ఫారం తీసుకుని రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు. పంటల బీమాతో రైతులకు ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతింటే రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయన్నారు. ప్రతిరైతు పంటలబీమా చేయించుకోవాలని సూచించారు. రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మంత్రిగారూ.. మహానందికి వెళ్లే రాస్తాపై కనికరం చూపరూ..

**జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది.. శైవ క్షేత్రాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగినటువంటి క్షేత్రం అలాంటి క్షేత్రానికి వెళ్లే భక్తులు అతి దారుణమైన రోడ్లపై ప్రయాణం చేసేందుకు నాన్న అవస్థలు పడుతున్నారు... ఈ పుణ్యక్షేత్రానికి ఏపీలోని అన్ని జిల్లాల మరియు తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు ఈ దారి వెంటే క్షేత్రానికి చేరుకోవలసి ఉంటుంది. అలాంటి ఈ దారి కడు దయనీయ పరిస్థితుల్లో ఉండటం గమనార్హం.**





**నంద్యాల, డిశంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల నుండి ప్రకాశం జిల్లా వైపు వెళ్ళు జాతీయ రహదారి వెంట ఉన్న గాజుల పల్లె నుండి మహానంది చాలా దగ్గర అలాగే అదేరస్తాలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల కూడా ఉంది. ఇలాంటి పేరు ఉందిన స్థలాలకు వెళ్లాలంటే ప్రస్తుత దుర్భరంగా ఉంది.. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతుకు రూ కోట్లు కేటాయించారు. అందుకు రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని అభినందించక తప్పదు. అయితే... శ్రీశైలం నియోజకవర్గ మార్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది వైపు కూడా కాస్త మీ దృష్టి పెట్టగలరని మండల ప్రజలు పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులు కోరుతున్నారు

# అన్నదాతకు అండగా వైఎస్సార్సీపీ పార్టీ....

**- దగా చేస్తున్న కూటమి సర్కారుపై నిరసన గళం**
**- 13న కర్నూలు కలెక్టరేట్‌కు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపు**

**ఆదోనిలీగల్, డిశంబర్11, ప్రభాతవార్త;**
రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వంపై నిరసన గళం వినిపిద్దాం.... అన్నదాలకు అండగా నిలుద్దామని, అన్నదాలను దగా చేస్తున్న కూటమి సర్కారుపై ఈనెల 13వ తేదీన భారీ ఎత్తున రైతులతో కలిసి నిరసన ప్రదర్శనలతో పాటు కలెక్టరేట్ ముందు ఆందోళన చేపడతామని వైఎస్సార్సీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం కింద యేడాదికి రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలని, దళారీ వ్యవస్థను నిర్మూలించాలని, తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తేమ లెక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. అలాంటి విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. దేశానికి వెన్నెముక అన్నదాత అని, అలాంటి అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. యేడాదికి అన్నదాతకు సాయంగా రూ.20 వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా నేటికీ సాయం అందించలేదన్నారు. తల్లికి వందనం, మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు తదితర పథకాలు నేటికీ అమలులుకు నోచుకోలేదన్నారు. చంద్రబాబునాయుడు అబద్ధాల కోరు అని, ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు అబ్దుల్‌గౌస్, నరసింహులు, కౌన్సిలర్లు రామలింగేశ్వరయాదవ్, బాషా, ఫయాజ్‌అహ్మద్, మహ్మద్‌స్వామి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బాషా, వైసీపీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, నాయకులు మురళీరెడ్డి, నల్లారెడ్డి, నవీన్, శీను, ఎంపీటీసీ



# 13న అన్నదాతలకు అండగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**
ఈనెల 13న అన్నదాతలకు అండగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దగా చేస్తున్నకూటమి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం చేపట్టిందని రైతులందరు వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వంపై నిరసన గళం పోస్టర్ అవిస్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వంపై నిరసన గళం జిల్లా కలెక్టర్‌కార్యాలయంకు రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టరుకు వినతిపత్రం అందజేత కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిరైతు ఈర్యాలీలో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. గత మన ప్రభుత్వంలో రబీ, ఖరీఫ్ సీజన్లకు రైతులకు నేరుగా తమ ఖాతాల్లో డబ్బులు వేసేవారమన్నారు. అలాగే రైతు పండింబచి ప్రతి పంటను మద్దతు ధరకు కొన్నామన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులను ఏవిధంగా దగా చేస్తుందో చూస్తున్నామన్నారు. రైతు తమ పంటను దళారుల చేతిలోపెట్టి తీవ్రంగా నష్టపోతున్నా ఈప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అన్నదాత తమ పరిస్థితి ఏవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. రైతును దగా చేస్తున్న కూటమి ప్రభుత్వంపై నిరసన గళం వినిపించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గొట్లూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీంలకు పెద్ద పీటవేస్తున్న కూటమి ప్రభుత్వం

**: షాదీఖానకు రూ 50లక్షలు మంజూరు చేయించిన మంత్రి బిసి**

**కోవెలకుంట్ల, డిశంబరు 11,ప్రభాతవార్త**



రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ఏర్పడిన పిదప ముస్లీంలకు పెద్ద వేస్తున్నదని రోడ్లు భవనాల శాఖ మంత్రి చోరవతో షాతీఖాన్ కూడా నిదులు మంజూరు చేశారని మాజీ జిల్లా కోఅప్షన్ మెంబరు యస్ఎ గఫూర్ అన్నారు. బుదవారము కోవెలకుంట్లలో విలేర్లతో మాటాల్డుతూ రోడ్డు భవనాల శాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారము కోవెలకుంట్ల షాదీఖానకు రూ 50లక్షలు నిదులు మంజూరు చేయించారని చెప్పారు.ఎన్నికల సమయంలో అదికారములోకి వస్తే మీరు కోరిన విదముగా షాదీఖానాకు నిదులు మంజూరు చేయిస్తానని మాట ఇచ్చారు. అందులో బాగంగా మాట ఇచ్చిన తప్పకుండా నిదులు మంజూరు చేసిన ఘనత మంత్రి బిసి జనార్దనరెడ్డికి దక్కిందని చెప్పారు. అయనకు కోవెలకుంట్ల ముస్లీంల తరుపున ప్రత్యేక కృజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు.

# కూటమి ప్రభుత్వ హామీలపై వైకాపా పోరాటాలకు సిద్ధం

**- 13న కలెక్టరేట్ దగ్గర వైసీపీ నిరసన**



**కోడుమూరు,డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వం ప్రజలక్చిన హామీలను 6 నెలలు కావస్తున్నా .. హామీలపై కాలయాపన చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసిసనగా ఈ నెల 13వ తేదిన కర్నూలు కలెక్టరేట్ ఎదుట ర్యాలీతో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ తెలిపారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాయల ంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయంలో రైతులకు,ప్రజలకు ఇచ్చిన హామీల కంటే అధికంగా ప్రజా సంక్షేమ పథకాలను అందించి అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి కల్గించామనా న్నరు. అపద్దపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ తీరు 6 నెలల్లోనే తేలిపోయిందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా వైకాపా ప్రభుత్వం రైతులకిచ్చే భరోసా నిధులతో పాటు విద్యార్థులకు ఫీజు రియంబర్స్,వసతిదీవెనలతో పాటు చేనేతలకు,అన్ని వర్గాల సమాజిక రంగాలను ఆదుకుందని గుర్తు చేశారు. ప్రజలకు శుష్క వాగ్దానాలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం నేడు రైతులకు,విద్యార్థులకు ఇచ్చే ప్రయోజనాలను గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. అంతే గాక పేద కటుంబాలల్లో ఉన్న వారికి 15 వేల రూపాయలు,50 ఏళ్ళు నిండిన బిసి వర్గాలకు ఫించన్ అందజేస్తామని హామీలను కోటలు దాటించి నేడు వాటి గురించి ఇంత వరకు ప్రస్తావనకు తీసుకురావడం లేదన్నారు. ప్రభుత్వ వైఖరి తీరు మారేంత వరకు తమ పార్టీ పోరాటాలకు సిద్ధం మవుతోందన్నారు. ఈ సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు రమేష్ నాయుడు, మాదులు, లింగన్న, రఘువేంద్ర,మబ్బుల్ భాష, లింగమూర్తి, కట్టెలశ్రీను, రవిశంకర్, రాజారమేష్,కున్నూర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపీ నిలుస్తుంది - మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**- ఈనెల 13న అన్నదాతకు అండగా వైసీపీ పోరుబాట**



**బనగానపల్లె, డిసెంబర్11, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపీ పేరుతో రూపొందించిన పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపీ నిలుస్తుందని, ప్రభుత్వం గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలుచేయాలని కోరుతూ ఈనెల 13వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా వైఎసా ర్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలో ధాన్యం కోనేవారులేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. రైతులు దళారుల గుప్పిట్లో విలవిల్లాడుతున్నారని రైతులను ఆదుకోవాలని తెలిపారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వైఎస్సార్‌సీపీ ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈనెల 13వ తేదిన అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. దిగుబడి తగ్గి నష్టపోయిన రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధర లభించక మరింత నష్టపోతున్నరన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిపోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన కూటమి ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ నిలుస్తుందని ఆయన అన్నారు. వైసీపీ హయాంలో రైతులు పండించిన పంటలకు ధరల స్థిరీకరణ నిధి రూ.2వేల కోట్లు కేయించిందన్నారు. నాడు వైఎస్సార్‌సీపీ రైతు భరోసా పథకం కింద ఏడాదికి రూ.13500లు నేరుగా రైతుల ఖాతా జమ చేసిందని ఆయన గుర్తు చేశారు. అలాగే ఉచిత పంటల బీమా అందించిందని ఆయన తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం రైతుల పై పంట బీమా భారం మోపిందని ఆయన అన్నారు. నాడు రైతుకు మద్దతు ధర కల్పించింది వైసీపీనేనన్నారు. కూటమి ప్రభుత్వంలో మద్దతు ధర లభించక విలవిల్లాడుతున్నారని ఆయన తెలిపారు. వైసీపీ హయాంలో రైతులు మద్దతు ధర కన్నా ఎక్కువకే రైతులు పంటలను అమ్ముకున్నారని, కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, కనీసం పది శాతం కూడా ధాన్యం కొనుగోలు చేయడంలేదని ఆయన ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో రైతులకు అందుతున్న పథకాల గురించి రైతులు ఆలోచించి ఏది రైతు ప్రభుత్వమో ఆలోచించాలని ఆయన రైతులకు సూచించారు. వీటన్నింటిని నిరసిస్తూ జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల కార్యాలయాల వద్దకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు ఈ ఏడాది అకాల వర్షాలు, వాయుగుండాల వల్ల రైతుల దిగుబడి 20 నుంచి 30 బస్తాలకే పరిమితమైందన్నారు. చివరికి ఆ ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర కల్పించడంలేదని దుర్మార్గమైన పరిస్థితిని ఈ ప్రభుత వ్యం కల్పిస్తుందన్నారు. తక్కువ ధరకే ధాన్యాన్ని రైతులు అమ్ముకుంటున్నారన్నారు. 75కేజీలకు రూ.1725ల ధర ఎక్కడ ఇవ్వడంలేదని, తేమ శాతం ఉందని రూ.1300లకు కొనుగోలు చేస్తున్నారని, ధాన్యాన్ని నిల్వ చేసుకునే పరిస్థితిలేదని, రోడ్ల మీద పోసుకుంటున్నారని మళ్లీ వాయుగుండమనే వార్తలతో రైతులు భయంతో ఎంతో కొంతకు రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, తూర్పింటి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కరీమ్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ..!



**ఆదోని,డిసెంబరు 11,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని కపటి గ్రామంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 26న మొదలైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతూ డిసెంబరు 2న 60లక్షల సభ్యత్వాలను నమోదు చేసిందన్నారు. కేవలం 8రోజుల్లో 10లక్షల సభ్యత్వాలతో 70లక్షలకు చేరిందన్నారు. ఇదేవేగంతో మరిన్ని రికార్డులు సృష్టిద్దామని అన్నారు. తెదేపా సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్,కంప్యూటర్ నుంచి సులభంగా ఆన్‌లైన్‌లో,వాట్సప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చున్నారు. అనంతరం గ్రామస్తులు ఉమాపతినాయుడుతో పాటు మరికొంతమందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి,రామకృష్ణ,శ్రీనివాస్‌చౌదరి, వీరేష్,జయరాం,శివ,బాలస్వామి,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

**బనగానపల్లె, డిసెంబర్11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోవిందిన్నె గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఈడిగ సుంకన్న గౌడ్ ఇంటి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి 11 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనంచేసుకుని అతన్ని అదుపు లోకి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# భూ తగాదాలు లేకుండా చేయడమే రెవిన్యూ సదస్సులు



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**
భూ సమస్యలు పరిష్కారం కోసం సిఎం చంద్రబాబు నాయుడు రెవిన్యూ సదస్సుఏర్పాటు చేసి భూ తగాదాలు లేకుండా చూస్తున్నారని, ఏ సమస్య ఉన్న శాశ్వతంగా పరిష్కారం చూపడానికే రెవిన్యూ సదస్సుయొక్క ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సుకార్యక్రమంలో పాల్గోని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఐదేళ్లు మాజీ సిఎం జగన్ ముద్దులు పెట్టి గుద్దులు గుద్దారని, 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు దింపారన్నారు. గెలిచిన 6 నెలల్లోనే ప్రజల ముందుకు వచ్చాము, గత వైసిపి ఎమ్మెల్యేలు, అధికారులు ప్రజల ముందుకు వచ్చిన దాఖలాలు లేవన్నారు. మీ దగ్గరకు వచ్చి మీ సమస్యలు తెలుసుకొని ఆ సమస్యను 40 రోజుల్లో పరిష్కరించే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత వ్యం అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, తహశీల్దార్, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

**- బాల్య వివాహాలను నిర్మూలించడం మనందరి నైతిక బాధ్యత**
**- బాల్య వివాహాలతో బాలికల జీవితం అస్తవ్యస్తం**



**బనగానపల్లె, డిసెంబర్11, ప్రభాతవార్త:**
బాల్య వివాహాలను నిర్మూలించడం మనందరి నైతిక బాధ్యత అని, బాల్య వివాహంతో బాలికల జీవితం అస్తవ్యస్థమవుతుందని ఎల్‌డీవో నరసింహారెడ్డి, ఎంపిడివో బి.వి.రమణలు తెలిపారు. పట్టణంలోని స్థానిక పొదుపు భవనం నందు బుధవారం కిశోరి వికాసం పై మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుకు భంగం వాటిల్లుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే బాల్యవివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏ గ్రామాల్లోనైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి బాలకల జీవితాలను కాపాడాలని పిలుపునిచ్చారు. బాలికల పెళ్లి వయస్సు 18 సంవతసరాలని బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రరిణామాలు ప్రజలకు, బాలికల తల్లిదండ్రులకు అధికారులు అవగాహన కలి ్పంచాలన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు అన్ని రంగాల్లో ప్రభుత్వాలు హక్కులను, అవకాశాలను ఇస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. అలాగే అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు మనం ఉన్న పరిధిలో ఆపదలు వస్తే రక్షించాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. ఐసీడీఎస్ ఉమామహేశ్వరమ్మ, ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఇది ఒక మంచి అవకామన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకునేలా, సమగ్రాభివృద్ధి సొంతం చేసుకునేలా చేయూత ఇవ్వనున్నట్లు వివరించారు. అందరు ఉన్నత స్థానాలకు చేరుకునేలా వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని సూచించారు. క్రమం తప్పకుండా పౌష్ఠికాహారం అందించాలని, వైద్యపరమైన సేవలు అందించాలన్నారు. కిశోర బాలికలకు సరైన అవగాహన అవసరమన్నారు. 11-18 ఏళ్ల మధ్య ఉన్న కిశోర బాలికలకు శారీరకమైన మార్పులు సంభవిస్తాయని తెలిపారు. బాలికలు తమ సమస్యలను తల్లిదండ్రులకు వ్యక్తపరచడానికి సంకోచిస్తారన్నారు. 15సంవత్సరాలోపు బాలికల్లో ముగ్గురికి ఒకిరికి బాల్యవివాహాలు జరుగుతున్నాయని, రక్తహీనతతో 40 శాతం మంది బాధపడుతున్నారని ఆమె తెలిపారు. పదవ తరగతి చదివినవారిలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు చదువులకు వెళ్లకుండా మానేస్తున్నారని తెలిపారు. మహిళలు నిర్భయంగా సమాజంలో తిరిగే విధంగా వారికున్న హక్కులను ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా సామర్థ్యం ఉండదని తద్వారా గొడవలకు దారితీసి జీవితాలు చిన్నభిన్నం అవుతుందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించేవారిని కఠినంగా శిక్షించాలని చదువు పూర్తయి ఆర్థికంగా స్థిరపడ్డక వివాహం చేయాలని ఆమె సూచించారు. యుక్త వయస్సులో వచ్చే శారీరక మార్పుల పై అవగాహన కల్పించాలన్నారు. కుటుంబ సభ్యులు పిల్లల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, సీసీలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సచివాలయ మహిళ పోలీసులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమబోర్డుకు చెల్లించాలి



**నంద్యాల, డిశంబరు 11,ప్రభాతవార్తప్రతినిది**
అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో జరుగుతున్న నిర్మాయణ పనులకు చెందిన కాంట్రాక్టర్‌కు చెల్లించే సొమ్ములో ఒక శాతము లేబర్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించాలని జాయింట్ కలెక్టరు విషుచరణ్ సంబందిత అదికారులను అదేశించారు.బుదవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో లేబర్ సేస్‌కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించే అంశంపై సంబందిత అదికారులతో జేసి సమీక్ష నిర్వహించారు. కార్మికశాఖ జాయింట్ కమీషనరు బాలునాయక్ ఉప కార్మక కమీషనరు వెంకటేశ్వర్లు సహాయం కార్మిక కమీషనరు సి.బషీరున్నీ సాబేగం జిల్లా సమన్వయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.ఈసందర్బముగా జేసి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబందించి కాంట్రాక్టరుకు చెల్లించే సొమ్ములో ఒక శాతము లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి అదేశాలు జారీ చేశారు. అన్ని శాఖలతో సమన్వయ పరుచుకుని సంబందిత సమాచార్నాఇన్ని ఎప్పటి కప్పుడు తెప్పించుకుని డేటా బేస్ ఏర్పాటు చేసుకోవాలని కార్మిక శాఖ అదికారులను అదేశించారు.ప్రతి నిర్మాణ సంస్థ చట్టాన్నిననుసరించి విదిగా మీ సేవ యందుగలాని అన్‌లైన్ ద్వారా రిజిస్టేషన్ చేయవలసిందిగా సభ్యులను అదేశించారు.ప్రభుత్వ నిర్మాణ పనులు అమలు చేసే ప్రభుత్వ శాఖల అదికారులు బిల్డింగ్ ప్లానులు అప్రూవల్ చేసే సంపస్థలైన మున్సుపల కార్పొరేషన్, పంచాయతీ రాజ్ ఏపిఐఐసిలకు చెందిన సంస్థలు ఇఒక శాతము లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించే అంశముపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జేసి అదేశాలు జారీ చేశారు. సమావేషములో అర్‌అండ్‌బి ఎస్ఈ శ్రీదరరెడ్డి, మున్సుపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుంది - పత్తికొండ మాజీ ఎమ్మెల్యే

**- అన్నదాతకు అండగా వైఎస్సార్‌సిపి పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే**

**వెల్దుర్తి,డిసెంబర్11,ప్రభాతవార్త**
రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని చెరుకులపాడు గ్రామంలో తన స్వగృహం ఆవరణలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల ప్రజాప్రతినిధులు,వైకాపా నాయ కులు, కార్యకర్తలతో కలిసి ఆమె బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13న శుక్రవారం కర్నూలులో నిర్వహించే (అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపి) అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె ప్రజాప్రతినిధులకు,వైకాపా నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అవి నేటికి పూర్తిగా అమలు చేయడం లేదని విమర్శించారు.పత్తికొండలో టమోట రైతులు



రోడ్డున పడ్డారన్నారు.చెప్పనిది చేయడం జగనన్న నైజం అయితే,నేడు చెప్పినవి సైతం చేయకుండా ఉండడం చంద్రబాబునాయుడు నైజం అన్నారు.సూపర్‌సిక్స్ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం జైళ్లకు పంపడం,దాడులు చేయించడం జరుగుతుందన్నారు.నాడు రైతుల పంటలకు వైకాపా ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టి రైతులకు పంటల భీమా ఇచ్చేదన్నారు.నేడు రైతులకు మీ పంటలకు మీరే భీమాకు నగదు చెల్లించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.పెట్టుబడి సహాయం నాడు వైకాపా ప్రభుత్వం ఈ పాటికే ఇచ్చేది.నేడు మాట ఇచ్చి పెట్టుబడి సహాయం రూ.20వేలు ఇవ్వలేదన్నారు.తక్షణమే రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలని సూపర్‌సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అన్నదాతకు అండగా వైఎస్సార్‌సిపి పోస్టర్‌ను విడుదల మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,జడ్పీటిసి కెఇ సుభాషిణి,క్రిషగిరి మండల వైకాపా కన్వీనర్ ఆర్‌బి.వెంకటరాముడు,వెల్దుర్తి మండల ఎంపిపి రంగడు, వైకాపా నాయకులు పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,బోయినపల్లి నరి ్సంగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,బింగిదొడ్డి జగన్ మోహన్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వం రెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి,శేఖర్‌చౌదరి, కేశవ, వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.